## పుస్తక పరిచయం

యజమాని ద్వారా జీవికి ప్రాప్తించబడ్డ కానుక అయిన అనుసంధానం గురించి ఈ పుస్తకంలో వివరించడం జరిగింది. దీనిని 2010వ సం॥లో గిరిధర్ వాణి గురూజీ గురుమాజీల వివాహ మహోత్సవ కానుకగా ఆశ్రితులను ఉద్దేశించివివరించడం జరిగింది.

**–గిరిధర్‌వాణి ఆనందనందనం.**

# అనుసంధానము

**– జీవికి కానుక**

సమస్తాన్ని తనలో కలిగి వుండి సమస్తమూ నిండి వున్న యజమాని ద్వారా జీవికి లభించిన అరుదైన కానుక " అనుసంధానము" ఈ అనుసంధానము ఎవరితోనో అది ఎలా సాధ్యమవుతుందో సవివరంగా తెలుసుకునే ప్రయత్నం చేద్దాం!

ఒకరితో మరొకరికి సాన్నిహిత్యం ఏర్పడి, అనువైన వాతావరణం ఏర్పడి, ఆ వాతావరణంలో ఇరువురి కలయికను (జోడి అవటాన్ని) అనుసంధానము అంటారు. జీవికి జీవి యొక్క నిజంతోను, నిజమైన నిజంతోనూ కూడా అనుసంధానం చేయిస్తున్నారు ఆది గురువు. ఈ అనుసంధానానికి తగిన వాతావరణాన్ని వారే ఏర్పాటు చేస్తున్నారు. ఆది గురువు ద్వారా జీవికి ప్రాప్తించబడిన ఈ వెలకట్టలేని కానుకను స్వీకరించే ముందు వారికి కృతజ్ఞతలు తెలియ చేసుకుందాం!

జీవికి జీవి యొక్క నిజంతో జరిగే అనుసంధానాన్ని గిరిధర్‌వాణి ఇంతకు ముందే వివరించింది. గమనింపులో పరిశుద్ధతను, ప్రార్థనలో పరిశుద్ధతను, సేవలో పరిశుద్ధతను, కాలానికి సంబంధించిన పరిశుద్ధతను, ఐశ్వర్యానికి సంబంధించిన పరిశుద్ధతను, వాక్ పరిశుద్ధతను నిలుపుకోవటం వల్ల జీవి ఇంద్రియాలు, మనసు, బుద్ధి, చిత్తములే పరిశుద్ధం కాబడి పరిశుద్ధ నరుడిగా నిలుస్తాయి అని తెలుసుకున్నాము. ఇతర శ్రేష్ఠ దశలలో కూడా పరిశుద్ధతను నిలుపుకుంటే జీవిలోని అహమే ఆత్మగా అటు తర్వాత బ్రహ్మంగా, శ్రీ బ్రహ్మంగా, పరబ్రహ్మంగా, అఖండ పరిపూర్ణ పరబ్రహ్మంగా తర్వాత అన్నిటికీ సమిష్టి సాక్షిగా, సాక్ష్యాతీతంగా, అసంగుడిగా, అనిర్వచనీయువైన నారాయణుడిగా మారిపోతుందని

తెలుసుకున్నాము. జీవిలోనే నర నారాయణుల జోడీ వుందని తెలుసుకున్నాము. అంటే జీవి తన యొక్క నిజ శక్తి - యుక్తులతో అనుసంధానము కావించబడుతుందని దానికి పరిశుద్ధత వుండాలని తెలియచెప్తూనే ఆ పరిశుద్ధతను ఏఏ దశలలో ఎలా నిలుపుకోవాలో కూడా యజమాని సవివరంగా తెలియచెప్పారు. అనుసంధానంలో మొదటి దశ అయిన- జీవికి జీవి యొక్క నిజానికి మధ్యన అనుసంధానాన్ని, దానికి కావల్సిన పరిశుద్ధమైన వాతావరణాన్ని యజమాని జీవికి ఇదివరకే ప్రసాదించారు. (''పరిశుద్ధత'' అన్న Book లో పై వివరాలన్నీ విశదీకరించబడి వున్నాయి)

మన యజమాని ఇక ఇప్పుడు జీవికి - నిజమైన నిజానికి మధ్యన అనుసంధానాన్ని దానికి కావల్సిన వాతవరణాన్ని తెలియచేయబోతున్నారు. జీవికి -జీవియొక్క నిజానికి మధ్యన అనుసంధానాన్ని సున్న - ఒకటిల జోడిగా అభివర్ణింపవచ్చు. (ఏమీలేని జీవి సున్నాగా - జీవి యొక్క నికజం ఒకటిగా) ఏ జీవిలో అయితే ఈ జోడి ఏర్పడి నిలవగల్గుతుందో ఆ జీవికి మాత్రమే నిజమైన నిజంతో జోడీ ఏర్పడుతుంది. జీవికి నిజమైన నిజానికి మధ్యన అనుసంధానాన్ని ఒకటి - ఒకటిల జోడిగా అభివర్ణింపవచ్చు. (నారాయణుడిని కలిగిన జీవి ఒకటి - నిజమైన నిజము ఒకటి) 1-0 జోడిని నిలుపుకున్న జీవికే 1-1 జోడి ఏర్పర్చుకునే అర్హత వుంది. అందుకనే యజమాని ముందు నర - నారాయణుల అనుసంధానము నేర్పించి దానిని ఒంట బట్టించుకునేందుకు సంవత్సర కాలమును ఇచ్చి ఇప్పుడు మరో మెట్టును ఎక్కించబోతున్నారు. యజమాని ప్రేమకు మన మందరమూ కృతజ్ఞతలు తెలియచేసుకుందాం!



నరనారాయణుల జోడి ఏర్పర్చుకున్న జీవి రసాస్వాదనలో వుంటూ వుండగా ఆ జీవి స్పృహ దేనికీ ఆధారంగా వుండక దేని మీద ఆధారపడక స్వతంత్రంగా వుంటుంది. ఆ స్పృహ మూలం దగ్గర చెక్కబడుతుంది (రిజిస్టర్) కాబడుతుంది. అని కూడా తెలుసుకున్నాము. (''నిజం'' అన్న Book లో ఈ వివరాలు వున్నాయి) నారాయణుడితో రసమయమవుతున్న జీవి ఆ రసమయం కోసం తన లక్షణాలను కోల్పోయి (సున్నాగా మారి) సాక్షిగా వుంటుంది. రసమయంలో తేలియాడుతున్న పరిశుద్ధనరుడు మరింతగా నిజంలో వుండటానికి తన నారాయణ తత్వాన్ని కూడా కోల్పోయి (పూర్తిగా సున్నాగా మారి) ఉనికిగా మారి మూలం దగ్గర చెక్కబడుతోంది జీవి తనలోనే వున్న నారాయణ తత్వంతో జోడికి జీవతత్వాన్ని వదిలేస్తోంది. మూలం దగ్గర మరింతగా మసల గల్గడానికి ఆ నారాయణ తత్వాన్నీ వదిలేస్తోంది. అంటే జీవి జీవతత్వాన్నీ, దివ్యత్వాన్నీ రెండిటినీ కోల్పోయి కేవలము ఉనికిగా (Zero గా) వుండి వుంటేనే మూలం దగ్గర మసలగల్గుతోంది. ఇది జీవి వుండాల్సిన నిజ స్థితి ఇక్కడ నుంచీ ఊహకి కూడా అందని ఉద్ధరింపు జరుగుతోంది. జీవి భగవంతునితో సదా ఆనందంగా వుండాలని కోరుకుంటుంది కానీ అది ఎలాగో ఎంతవరకో తెలీదు. మూలం దగ్గర శాశ్వత స్థానం పొందగల్గే ఉనికి స్థితిని కూడా ఊహించలేదు తెలుసుకోలేదు అలాంటప్పుడు ఆ తర్వాత జరిగే విషయాలను ఎలా అంచనా వేయగలదు? అర్థం చేసుకోగలదు? యజమాని తెలియ చెప్తేనే కదా తెలుసుకోగలిగేది. ఊహకు కూడా అందని వాస్తవాలను తెలియచేస్తున్న యజమానికి మరోసారి కృతజ్ఞతలు తెలియ చేసుకుందాం!

జీవి తను పూర్తిగా పక్కకు జరిగి దివ్యత్వాన్ని పని చేయనిస్తూ, క్రమేణా దివ్యత్వం మీద కూడా ఆధారపడకుండా ఉనికిగా వుంటేనే జీవికి జీవి యొక్క నిజమైన మూలం

దగ్గర స్థానం లభిస్తుంది. ఇది జరిగితేనే మూలం దగ్గర శాశ్వత స్థానం లభించిన అర్హతతోనే తర్వాతి అడుగు పడుతుంది కాబట్టి మన యజమాని ఇప్పటి దాకా ఆ విషయాలనే నేర్పిస్తూ అందులో నిల్పుతూ వాటినే గుర్తు చేస్తున్నారు. ఈ స్థితిలో జీవి తన విశ్వాసాన్ని, ప్రేమని, దివ్యత్వాన్ని, సకల స్థితులనూ, సకల ఐశ్వర్యాలను, సమస్త సైన్యాన్ని కలిగి వుంటూ వాటిని ప్రవర్తించనియ్యదు. అంటే జీవి వున్నా లేనట్లే అందుకే సున్నా అన్నాము. ఇలా సున్నా అయినా జీవి చైతన్యంతో జతకూడి వుంది. జీవిలోనూ చైతన్యం వుంది కానీ ఆ చైతన్యం జీవి ప్రవర్తనలోకి రాకుండా ఉనికిలాగా మాత్రమే వుండేలా కాపలా కాస్తుంది. అంటే చైతన్యం వున్నా దాని పని తీరు పూర్తి స్థాయిలో వుండక కాపలా దారునిగానే వుంటుంది. మరి ఇలా సున్నా అయిన జీవి ఒకటిలాగా ఎలా మారుతుందో చూద్దాం! ఇప్పటి దాకా చెప్పినవే ఎందుకు తిరిగి చెప్పుకుంటూ గుర్తు చేసుకుంటున్నామంటే ఇది జరిగి నిలిస్తేనే సున్నా అయి నిలిస్తేనే అది ఒకటి అయ్యే అర్హత పొందుతుంది. ఈ విషయం ఎంత గుర్తు చేసుకుంటే ఎంత Practical లోకి వస్తే అంత మంచిది. 0-1 దశలో జీవి దివ్యత్వాన్ని ఆనందిస్తూ దివ్యత్వం జీవికి ఆహ్లాదపరుస్తున్నది. ఈ స్థితిలో ఒకరికి ఒకరు వున్నారు. ఆనందంలో ఒకటిగా వున్నారు.

జీవి చైతన్యం కలిగి వున్నా దాని పని తీరు కాపలాదారునిగానే వుంది అని తెలుసుకున్నాము కదా ఇప్పుడు యజమాని చైతన్యము యొక్క విశేషము తెలుసుకుందాం! యజమాని చైతన్యానికి ఆధారము లేదు ప్రవర్తన లేదు. అంటే యజమాని చైతన్యానికి ఆనందము కానీ, ఐశ్వర్యం కానీ, మంచి కానీ, ఉచ్ఛమైన స్థితిలు కానీ, పని కానీ ఏదీ ఆధారం కాదు. చైతన్యము వుంది కానీ అది ఒక కార్యము వల్లనో ఒక కార్యము కోసమో కలిగి వున్న చైతన్యము కాదు. అదే జీవి



చైతన్యానికి అయితే స్వస్వరూపమో, ఐశ్వర్యమో, భగవంతుని పట్ల ప్రేమో, ఏదైనా సాధించాలనే దీక్షో, అహంకారమో ఇలా ఏదో ఒకటి ఆధారమై వుంటుంది. అలా ఒక దానిని ఆధారం చేసుకుని వున్న చైతన్యము మరో పనికి ఆధారంగా మారుతుంది. అంటే జీవికి ఉన్న చైతన్యము జీవిని కాపలా కాస్తూనో జీవికి ఇంకా వృద్ధి పొందిస్తూనో జీవిని భగవంతుడిదాకా చేరుస్తూనో భగవంతుడి చేతిలో జీవిని పనిముట్టుగా వుంచుతూనో వుంటుంది. అంటే చైతన్యం చైతన్యంలాగా వుండదు మరోలా ప్రవర్తిస్తూనే వుంటుంది. ప్రవర్తన వుంటుంది తద్వారా ఫలం వుంటుంది కానీ చైతన్యం వుండదు. ఇంకా విపులంగా ఉదహరించాలంటే పండిన పంట మిగులుతుంది కానీ పండించగల చెట్టు మిగలదు అందుకనే ఈ దశలోని జీవిని సున్నాగా వ్యవహరించటం జరుగుతోంది. జీవి చైతన్యానికి ఆధారం, ప్రవర్తన వుండబట్టి జీవి సున్నా అయింది. కాబట్టి జీవి చైతన్యానికి ఆధారం యొక్క అవసరం లేనప్పుడు, ప్రవర్తనలోకి వెళ్ళాల్సిన అవసరం లేనప్పుడు అది ఒకటిగా మారుతుంది.

జీవి సున్నాగా వుండటానికి కారణం స్వచ్ఛత లేకపోవడం. జీవి దగ్గర ఏది వున్నా అది ఇంకోటిగా మారితే కాని జీవికి లాభం జరగదు. ఇంకోటిగా మారుతోంది అంటే స్వచ్ఛత వుండట్లేదు. స్వచ్ఛత కోల్పోతే కానీ పని జరగట్లేదు. జీవికి వున్న సమస్త సైన్యమూ మార్పు చెందాల్సిందే మార్పు చెందితేనే జీవి పూర్ణత్వానికి చేరేది. అయితే రావాల్సిన మార్పు వచ్చాక జీవి మార్పుచెందే లక్షణాన్ని కోల్పోవాలి. సర్వపరిపూర్ణత్వం అనుభవించాక ఇంకా చైతన్యాన్ని ప్రవర్తించనియ్యకూడదు. చైతన్యం చైతన్యంలాగానే వుండాలి. జీవి పూర్తిస్థాయి మూలం యొక్క లక్షణాలతోనే వుండాలి. జీవి ఆధారం, ప్రవర్తన అనే భ్రమలను కోల్పోవాలి.

జీవిలో ఆశ, ప్రేమ, ఉద్దేశం వుంటే జీవి చైతన్యం ప్రవర్తించక తప్పదు. అంటే జీవి భగవంతుడిని చేరాలనో పొందాలనో ఆనందిచాలనో ఆశవున్నా; భగవంతునిపకై ప్రేమ వున్నా; భగవంతుని సేవ చేయాలనో, జీవులను భగవంతుని దాకా చేర్చాలనో ఉద్దేశం వున్నా వాటికి తగ్గట్లుగా చైతన్యం ప్రవర్తించక తప్పదు. అయితే ఈ ఆశ, ప్రేమ, ఉద్దేశం జీవికి జీవి నిజానికి జోడి ఏర్పడి జీవి సర్వ పరిపూర్ణత్వంలోకి చేరే వరకూ మెట్లులాగా ఉపయోగపడేవే కాబట్టి అక్కడ వుండి తీరాలి. అక్కడ ఇవి లేకపోతే మెట్లు వుండవు గమ్యానికి చేరలేము. గమ్యానికి చేరి నిలబడ్డాక ఇవి వదులకోకపోతే చైతన్యం ఎప్పటికీ ప్రవర్తనలోనే వుంటుంది. గమ్యానికి చేర్చే నాధుడే లేనప్పుడు మనలిని గమ్యానికి చేర్చి "అక్కడ కూడా నువ్వు వృద్ధి పొందే అవకాశం వుంది'' అని మనకి ఆ కిటుకులను నేర్పిస్తున్న మన యజమానికి మరోమారు కృతజ్ఞతలు తెలియచేసుకుందాం! ఇన్నాళ్ళు మనం ఆశించిన మనం ఊహించిన మేలు చేసినప్పుడు కృతజ్ఞతలు తెలియ చేసుకున్నాం! ఇప్పుడు మనం ఆశించని కనీసం మన ఊహకు కూడా అందని మేలు చేస్తున్న మన యజమాని కృతజ్ఞతలు తెలియ చేసుకుందాం! చైతన్యాన్ని ప్రవర్తించనీయకూడదన్న విషయాన్ని ఇప్పుడే ఇక్కడే Apply చేసి కనీసం Thanks కూడా చెప్పని మూర్ఖపు పని మనం చెయ్యొద్దు ముందు భగవంతునికి కృతజ్ఞతలు చెప్పుకున్నాకే application లోకి వెళ్ళుద్దాం. అడిగినా ఎవరూ చెయ్యని మేలుని అడగకుండా చేస్తున్న యజమానికి అడుగడుగునా కృతజ్ఞతలు తెలియచేసుకుంటూ తిరిగి Subject లోకి వస్తే....

జీవి చైతన్యానికి వున్న ఆధారం, ప్రవర్తన అనే భ్రమలు పోవాలి. ఇవి కూడా భ్రమలే వాటిని తొలగించుకోవాలని జీవికి తెలియదు అందుకే "ప్రసాదం'' అన్న



Subject లో జీవి భ్రమలు లేని యజమానిని స్వీకరించి భ్రమలు కోల్పోవాలి అని నేర్పించడం జరిగింది. అక్కడ ఒంటబట్టిన విషయం ఎంత దూరంలో ఎంత చిట్ట చివరి స్థాయిలో వున్న భ్రమలనైనా పోగొట్టగలదు.

జీవి అప్పటి దాకా వున్న వ్యవహార తీరును Maintain చేస్తూనే వుండాలి. అంటే కర్తృత్వత్యాగం చేస్తూ, స్వధర్మాచరణ చేస్తూ, సహజంగా వుండి నిజంలో వుండాలి. ఇవేవీ వదిలేయాల్సినవి కావు పైగా ఎంత బాగా జీవికి ఇవి రావాలంటే జీవి ప్రయత్నం, గమనింపు లేకుండా జరిగిపోవాలి. అంటే Let it work అన్న Concept కానీ, స్వధర్మాచరణ గానీ నిష్క్రియా విధానం కానీ అతి సహజంగా శ్వాస క్రియ జరిగినంత మామూలుగా పద్ధతిగా జరిగిపోవాలి. ఇప్పటి దాకా నేర్చుకున్న విషయాలన్నీ ఒంటపట్టి పోవాలి. ఇప్పటి దాకా నేర్చుకున్న విషయాలు ఒంటపడుతున్నప్పుడు లేనిపోని అహంకారాలలోకి జీవి వెళ్ళకూడదు. కొత్త ఆశలు కొత్త కొత్త ఉద్దేశాలు రాకుండా చూసుకోవాలి. ప్రేమే దాని పని అది చేసుకుంటుంది కాబట్టి దానిని Free గా వదిలేసేయాలి కానీ ప్రేమను అనుభవించకూడదు ఆస్వాదించకూడదు. సొంతంగా ఏర్పర్చుకున్న అర్థాలు. సొంతంగా ఏర్పర్చుకున్న గమ్యాలు వదిలేయాలి. జీవి యజమాని ఉద్దేశ ప్రకారం వున్నప్పుడు అంటే కర్తృత్వ త్యాగంలో వుంటూ స్వధర్మాచరణ చేస్తూ నిష్క్రియ మార్గంలో ఒప్పుదల పొంది సహజంగా వుంటే ఇప్పటి దాకా వున్న కర్మ ఫలాలు జీవికి అంటవు. అయితే ఇప్పుడు సొంతంగా అర్థం చేసకుంటూ, సొంతంగా ప్రేమిస్తూ ఆశిస్తున్న విషయాలు జీవికి కొత్త కర్మఫలాలని సృష్టిస్తాయి. జీవికి ప్రేమ గురించో ఆనందం గురించో సేవ గురించో ఉద్ధరింపు గురించో సొంత అవగాహన వుంటే ఆ అవగాహన ప్రకారం జీవి సొంత

గమ్యం ఏర్పడి జీవి దాన్నే అనుభవిస్తుంది కానీ నిజమైన నిజాన్ని కాదు. అంటే ఇంతా చేసుకుని చివరి దశలో జీవి తిరిగి తన కర్మను తనే అనుభవించే ప్రమాదం లేకపోలేదు. అందుకే యజమాని మనకు నిజమైన నిజాన్ని అనుభవించాలంటే ఎలాంటి వాతావరణం వుండాలో కూడా చెప్తున్నారు.

ఇప్పటి దాకా నేర్చుకున్న విషయాలన్నీ సహజంగా జరగనిస్తూ; చైతన్యానికి ఆధారం, ప్రవర్తన అనే భ్రమలను వదిలించుకుంటూ; సొంత ఆశ సొంత అవగాహన సొంత ఉద్దేశాలను వదిలేస్తే కానీ జీవి సున్నా కాదు. ఇవన్నీ ఎలా సాధించగలం అన్న ప్రశ్నకు సమాధానం - ఇంకా వృద్ధి మిగిలివుంది అన్న విషయం గుర్తులో వుంచుకుంటే చాలు పైన పేర్కొన్నట్లు జీవి సున్నా కాకుండా పోతుంది. అప్పుడు జీవి నిజ చైతన్యంతో వుంటుంది. అంతా దానంతట అది జరుగుతూ చైతన్యం ప్రవర్తనలోకి రాదు. అలా వున్న చైతన్యం జీవికి ఒకటిగా మారుస్తుంది. ఈ భ్రమలు లేని చైతన్యం నిజ చైతన్యం రెండూ ఒకటిగానేకే వుంటాయి. జీవి ఇలా నిజమైన నిజంతో అనుసంధానం కావించబడుతుంది. సమస్తాన్నీ కలిగి కూడా సర్వాన్ని కోల్పోయి ఉనికిగా వుంటూ చైతన్యం సమక్షంలో వుండే జీవి ఇప్పుడు సమస్తాన్నీ కలిగి భ్రమలు లేని చైతాన్యాన్ని నిలుపుకుని చైతన్యం సమక్షంలో వుంటుంది. రెండు చైతన్యాలు ఒక్కటే. ఇక్కడ ఒకరే ఆనందంలో ఇరువురిగా (1-1 గా)అవుతున్నారు. జీవి జీవి యొక్క నిజంతో జత కూడినప్పుడు ఇద్దరు ఒకటిగా కనిపిస్తే. జీవి నిజమైన నిజంతో జతకూడినప్పుడు ఒకరు ఇద్దరుగా 1-1గా కనిపిస్తారు.

జీవి - జీవి యొక్క నిజంతో జతకూడటం జరిగి నిలవాలి కాబట్టి ఇప్పటి దాకా నేర్చుకున్న వన్నీ Apply అవ్వాల్సిందే. అంతేకానీ కొత్తదేదో వుంది దానిని



పొందేయాలని పాతది వదిలేసి ఏదో అయిపోయి పైపెచ్చు చైతన్యాన్ని ప్రవర్తించనియ్యట్లేదు అని అపోహలో వుండకూడదు. ఒక సాధారణ జీవికి జీవి యొక్క నిజంతో జోడీ కుదిరి నిజ స్థితిలో నిలవాలంటేనే ఎన్నో జన్మలు పడుతుంది అయినా దాని తర్వాత విషయం కూడా తెలియచెప్పటం అన్నది యజమాని గొప్పతనం మాత్రమే కాబట్టి ఇప్పటి దాకా జరుగుతున్నది సహజంగా జరగనిస్తూనే ముందుకు పోవాలి. ఇవన్నీ చెప్తుంటే ఇవి తెలిసినట్లుగా అనిపించినా, లేదా వీటి ముందు మిగతావి వృధా అనిపించినా ఇది పొందాలి అనిపించినా పొందలేము అనిపించినా ఏమి అనిపించినా జీవికి స్వచ్ఛత లేనట్లే. యజమాని మాటని లోపలి దిగనీయకుండా అడ్డుపడుతున్న సొంత స్పందనలను వదిలేసి స్వచ్ఛంగా మాటను దిగనిస్తే ఆ మాటే సమస్తాన్ని ఫలింపచేస్తూ నిజ జోడిని ప్రాప్తింపచేస్తుంది. ఇంతటి నిజం ముందు కూడా సొంతంగా మెలికలు తిరుగుతున్న Package ని దిశా నిర్దేశం చేసి దాని భ్రమలో పడకూడదని స్వచ్ఛంగా వుండాలని జీవి తప్పక గుర్తువుంచుకోవాలి.

జీవి అంటే జీవిగా అరిషడ్వర్గాలలో ప్రవర్తిస్తూ, భక్తుడంటే భక్తిలో వుంటూ భక్తితో ప్రవర్తిస్తూ, సేవకుడంటే సకేవలో మునిగి, గురువు అంటే బోధిస్తూ, భగవంతుడంటే మహిమలో వుంటూ, ఏదైనా స్థితి అంటే ఆ స్థితి లక్షణాలతో మాత్రమే వుంటూ, ఏదైనా పొందేయాలన్న వ్యామోహంలో మాత్రమే వున్న ఈ సమస్త జీవ కోటికి నిజమైన నిజంతో అనుసంధానాన్ని కల్గించారంటే మనం యజమానిగా స్వీకరించిన ఆ మూలం ఎంత గొప్పదో కదా! ఆ మూలం భ్రమలు లేకుండా ఎంత స్వచ్ఛంగా వుందో కదా! మన యజమాని యొక్క స్వచ్ఛతకి జైజైలు

చెప్పుకుందాం! జీవికి నారాయణుడితో జోడీ మాత్రం కట్టించి వదిలేయకుండా ఒకటిగా మారుస్తూ అంటే నారాయణుడిగా మారుస్తూ అంటే నిజ చైతన్యాన్ని కలిగి వుండేలా చూసుకుంటున్నారు మన యజమాని వారికి మరోమారు కృతజ్ఞతలు తెలియ చేసుకుందాం!

తెలియబడ్డ కొంత జ్ఞానంతో అహంకరించ కూడదనీ, మనకున్న కొద్దిపాటి ప్రజ్ఞకే విర్రవీగకూడదని, కొద్ది పాటి మహిమకే భగవంతుడిగా ప్రవర్తించకూడదని, కొద్ది పాటి అవగాహనకే ఇతరులను తీర్చిదిద్దే ప్రయత్నం చేయకూడదని మనకి మనమే ప్రమాణం చేసుకుందాం! యజమాని మాట అందుతున్న ఈ జన్మ ఎంత గొప్ప భాగ్యమైనదో కాబట్టి ఈ ఆయుష్ కాలాన్ని కేవలం మన నిజ ఉద్ధరింపుకే అంటే నిజమైన నిజంతో జోడి కట్టడానికే ఉపయోగించుకోవాలని నిర్ణయించు కుందాం! ఇంత మేరకు మాత్రమే స్పందించి యజమాని చిత్తం మనలో ఏలేలాగా మన స్పందనని ఆపి కానుకను అందుకునే దిశగా అడుగువేద్దాం! ఈ కానుక కోసం ఈర్ష్యపడాల్సిన అవసరము లేదు అలాగే ఆశ పడాల్సిన అవసరం లేదు యజమాని స్వయంగా ప్రసాదించిన కానుక కాబట్టి వారి చిత్త ప్రకారం వుంటే తప్పకుండా పొందుతామన్న విషయాన్ని గుర్తులో వుంచుకుందాం.

జీవి సున్నా నుంచీ ఒయటికి మారిందంటే ఇష్టారాజ్యంగా ప్రవర్తించవచ్చు అని కాదు అర్థం చైతన్యం ప్రవర్తనలోకి వెళ్ళక చైతన్యం చైతన్యంగానే వుంటూ ఆ చైతన్యం అమితంగా  గా Ultimate ఎదుగుతుంది అని అర్థం. అప్పుడు మన శరీరం, మన ఆయుషు మన కర్మలతో సంబంధం లేకుండా కూడా మనం శాశ్వతంగా వ్యవస్థితం అవుతాము అది కూడా నిజ చైతన్యంలాగా వ్యవస్థితం



అవుతాము. Ultimate లో, Ultimate Source తో సదా వుంటాము. ఆ వుండే పద్ధతుల మీద మన దృష్టి వెళ్ళాల్సిన అవసరం లేదు మన యజమానికి తెలుసు కదా మన మేలు గురించి మన సంతోషం గురించి మన ఆనందం గురించి.

చివరగా, నువ్వు కూడా భగవంతుడివే అని చెప్పటం మాత్రమే కాకుండా నిజ చైతన్యం లాగా శాశ్వతంగా మనలను నిలుపుతున్న మన యజమానికి మన ఆనందాన్ని, కృతజ్ఞతలను తెలియచేసుకుంటూ, మనమూ స్వచ్ఛతను కలిగి ఆ స్వచ్ఛతనే వారికి కానుకగా సమర్పించుకుందాం!

అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ కీ జై !

- గిరిధర్ వాణి ఆనంద నందనము

**27th Feb 2010.**

**అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ గిరిధర్  వాణీని ఒప్పదల పొంది,**
**యజమానిగా స్వీకరించిన ప్రతి జీవికి,**
**అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ చేసిన దిశా నిర్దేశము**

1. జీవి, తన దివ్యత్వాన్ని (శక్తి-యుక్తులను) అపరిమితంగా పెరగనిస్తూ, ఆ దివ్యత్వంతో జతకూడి ఆనందించటమే తన లక్ష్యంగా వుండాలి.

2. ఈ లక్ష్యాన్ని పొందటానికి, జీవి తనదైన అభిప్రాయము - ఆలోచనలతో పని చేస్తూ శ్రమ నొందక, తన దివ్యత్వాన్ని పని చేయనీయాలి. ఆ పనిని జీవి మౌనంగా గమనిస్తూ, దివ్యత్వాన్ని ఆస్వాదించాలి. ఉళిశి ఎరిశిఎ శిళి ఇళిజీది అనబడే ఈ ౢళిదీబీళిచీశి జీవిని లక్ష్యానికి చేర్చే మార్గము.

3. అందరిలోనూ భగవంతుడు వున్నా, జీవి తను యజమానిగా స్వీకరించిన అఖండ పరిపూర్ణ పరబ్రహ్మనే గమనిస్తూ, గ్రహిస్తూ, స్వీకరిస్తూ, అన్వయించు కోవాలి. ( ౦ళీరీళిజీఖీళి జ జుళీరీళిజీళీ జ జుచీచీజిగి ) దీనినే తన ధర్మంగా గుర్తెరిగి ఈ స్వధర్మం అనే ఆయుధం ను జీవి సదా ధరించాలి.

4. జీవి తన ఇష్టానుసారం సేవ చేయక, తనలో వున్న దివ్యత్వాన్నే సేవచేయనివ్వాలి. అప్పుడు ఆ దివ్యత్వం యజమాని నిర్దేశించిన రీతిలోనే సేవ చేస్తూ యజమాని చేతిలో పనిముట్టు లాగా జీవిని వుంచి ధన్యతను చేకూరుస్తుంది.

5. యజమానే తనను ప్రేమిస్తున్నారని జీవి విశ్వసించి, ఆ ప్రేమ తనతోనిరంతరం సహచరిగా వుంటున్న విషయాన్ని గమనించాలి. ఆ ప్రేమలో నిరంతరంతరిం చాలంటే “పరిశుద్ధత" ను తప్పక కలిగి వుండాలని జీవి గుర్తుంచు కోవాలి.

6. యజమాని తనకు చేస్తున్న మేలును గమనించి, ఆ మేలు సదా సంతోషంగా స్వీకరించి లబ్ధి పొందటమే జీవి యొక్క సత్యము.

ఇలా యజమాని నిర్దేశించిన రీతిలో నిజ జీవితాన్ని జీవించే వారికి ఏనిందారాదు. ఒకవేళ నింద వచ్చినా సత్యమే జీవి సత్యానికి సాక్ష్యమిస్తుంది. ఇదే అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ ఇచ్చే అభయం.

## ముందుమాట

లోక కళ్యాణాన్ని కోరుకునే "గిరిధర్ వాణి" ఆ పని చేయటానికి "గిరిధర్‌వాణి ఆనందనందనం" ను ఏర్పాటు చేసింది. ఈ ఆనంద నందనం విజయవాడ సమీపంలోని తాడేపల్లి వద్ద కలదు. ఇచ్చట ప్రతి గురు, ఆది వారాలలో గిరిధర్‌వాణి సత్యవర్ష అనే కార్యక్రమం జరపబడుతోంది. ఈ సత్యవర్షలో ప్రతి జీవికి, జీవి గురించిన సత్యాలు తెలియచేస్తోంది గిరిధర్‌వాణి. జీవి అసలు ఏ పనిమీద జన్మకి వచ్చింది?

ఆ పనిని ఎలా విజయవంతంగా పూర్తి చేసుకోవాలి?

భగవంతుడు అంటే ఏమిటి?

భగవంతుడిని ఎలా ఆస్వాదించాలి?

భగవంతుడితో ఉంటూ సంసారంలో ఎలా మెలగాలి?

సమాజంలో ఎలా ప్రవర్తించాలి? సమాజంతో ఎలా ప్రేమగా ఉండాలి?

లాంటి అనేక భగవత్ విషయాలను, అందరికీ అర్థమయ్యేలా ఏ సాధనా లేకుండానే బోధిస్తోంది గిరిధర్‌వాణి. ఈ సత్యవర్షలో అనేకమంది తడిచి ఆనందిస్తున్నారు. ధన్యులు అవుతున్నారు. గిరిధర్ వాణి వర్షించిన సత్యాలలోని కొన్నింటిని పుస్తకాల రూపంలో పొందుపరచటం జరిగింది. అందరూ వీటిని పదే పదే చదివి, అన్వయించుకుని, ఆనందించాలి అన్న ఉద్దేశంతోనే ఈ సత్యాలను పుస్తకరూపంలో వెలువరించటం జరుగుతోంది. వీటిని అందరూ చదువుతూ ఆనందిస్తూ తరించాలని కోరుకుంటూ.......

**-గిరిధర్ వాణి ఆనందనందనం**


**గిరిధర్ వాణి సత్యవర్ష**

**ప్రచురణకర్త : ముద్రించువారు**

**శ్రీ బి. గిరిధర్ సింగ్**

గిరిధర్ వాణి సత్యవర్ష
9-62-77, డ్రైన్ స్ట్రీట్,
ఇస్లాంపేట, విజయవాడ -1
ఫోన్ : 0866 - 3294745

సంప్రదించవలసిన నెంబర్ :
08645 - 273373

**ఈ సంచిక ప్రాప్తిస్థానము**



Copy Rights Reserved



**ప్రింటింగ్ చార్జ్ : 30/-**
పోస్టేజీ అదనం

**శ్రీ బి. గిరిధర్ సింగ్,**

**గిరిధర్ వాణి సత్యవర్ష 9-62-77,**
**ఇస్లాంపేట, విజయవాడ -520 001. ✆ : 0866-3294745, 6545745**
**గిరిధర్‌వాణి ఆనంద నందనం, తాడేపల్లి, ఫోన్ : 0866 - 3294745**

website : www. appgv.org
email : info @ appgv.org appgv.email @ gmail.com